కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి అమానుషం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ పార్టీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేయగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ నాయకులు వీధి గూండాల్లా దాడి చేయడం సరికాదని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని తెలిపారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చడంపై ప్రశ్నించినందుకు పట్టపగలు కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గూండాలతో దాడి చేయించిన సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో శాంతిభద్రతలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

142 అక్రమ నిర్మాణాలను కూల్చేశాం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: నయీంనగర్ నాలా నిర్మించేందుకు 142 అక్రమ నిర్మాణాలను కూల్చేశామని, ఇంకా కొన్ని దసరా పండుగ సెలవుల్లో కూల్చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డేపల్లిలో మోడ్రన్ శ్మశానవాటికను నిర్మించామన్నారు. పెద్దమ్మ గడ్డ శ్మశానవాటిక కూల్చినవారిపై కేసులు పెట్టినట్లు చెప్పారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అగు శ్రీ నమిండ్ల జోసెఫ్, తండ్రి: సుబ్బయ్య, వయస్సు: 68 సం|| రాలు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం.31-1-19, కోమటిపల్లి, హసన్‌పర్తి, హనుమకొండ జిల్లా, గారి కోరిక మేరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది. నా క్లయింటు తన యొక్క ఇంటి నెం.31-1-19, నుండి గోపాల్‌పూర్, హనుమకొండకు జిరాక్స్ కాపీలు తీయుటకు తన బండిపై వస్తున్న క్రమంలో తన దగ్గర ఉన్న నోటరైజ్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ (లింకు డాక్యుమెంట్), తేది:13-12-1991, నోటరైజ్డ్ నెం.4185 / 1991, గల ఒరిజినల్ డాక్యుమెంట్ దారిలో ఎక్కడో పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కె.యూ.సి. పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, సర్టిఫికెట్ ఇవ్వడమైనది. కావున ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసు వారికి ఇవ్వగలరు. ఇచ్చిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును. అలాకాకుండా ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ ద్వారా ఏలాంటి చట్టవ్యతిరేకంగా ఉపయోగించినచో చట్టరీత్యా చర్య తీసుకొనబడును. ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంటును ఉపయోగించుకొని ఏలాంటి తప్పుడు దస్తావేజులు సృష్టించిన అవి చెల్లనేరవు మరియు నా క్లయింటుకు చట్టరీత్యా వర్తించవు.

షెడ్యూలు ఆస్తి : వరంగల్ జిల్లా, హసన్‌పర్తి (M), కోమటిపల్లి(V), సర్వే నెం.501, విస్తీర్ణం.485 చ.గజాల ఆస్తికి హద్దులు: తూర్పు: 15 ఫీట్ల రోడ్డు, పడమర : పి. వెంకట్రాజమ్ గారి భూమి, ఉత్తరం: పి. వెంకట్రాజమ్ గారి భూమి, దక్షిణము : S.మల్లేశ్వరప్రసాద్ & పాండురంగారావు గార్ల భూమి.

(ఈ ప్రకటన నా క్లయింటు కోరిక మేర ఇవ్వడమైనది)

Sd/- **M. JITHIN PRASAD,** ADVOCATE
H.No.11-25-584, Kothawada, Warangal.

LAL BAHADUR COLLEGE, P.G. CENTRE :: WARANGAL
(Sponsored and Managed Jointly by Osmania Graduates Association and Exhibition Society, Hyderabad)
Approved by AICTE, New Delhi & Affilated to Kakatiya University
Accredited twice with "A" Grade by NAAC

ADMISSION NOTIFICATION FOR CATEGORY "B" SEATS FOR THE ACADEMIC YEAR 2024-2025

Course	ICET Counselling Code	Intake	Category 'B' Seats (30%)
MBA	LBHC	120	36

Application forms for **Management Quota** can be taken from the office on all working days and interested candidates may attend for Admissions in the college office on **4th October, 2024 at 3.00 pm**

Dr. P. SREENATH, I/e Director - 984915208
Dr. ARUNA D.H. RAO, Principal
Sri DHEERAJ KUMAR JAISWAL, Secretary-cum-Correspondent

LAL BAHADUR COLLEGE : POST-GRADUATE CENTRE
(Sponsored and Managed Jointly by Osmania Graduates Association and Exhibition Society, Hyderabad)
Affilated to Kakatiya University - Accredited twice with "A" Grade by NAAC
WARANGAL - 506 007 (Phone No. 0870-2955880)

MANAGEMENT QUOTA (CATEGORY - B) SEATS ARE AVAILABLE

IN FOLLOWING COURSES: **M.Com, M.Com (C.A), M.Sc. (Maths), M.Sc. (Physics), M.Sc (Chemistry) & M.Sc (CS)**

Eligibility : Candidates with 50% and above marks in Degree (or) Qualified in TGCPGET - 2024

Dr. ARUNA D.H. RAO, Principal
Sri DHEERAJ KUMAR JAISWAL, Secretary-cum-Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
★I, **KANTHA RAO VINAYAK RAO GANTI** S/o **GANTI VINAYAKA RAO,** R/o. H.No. 5-10-135, Kishanpura, Hanamkonda, Hanumakonda-506001., Telangana, India have changed my name to **KANTHA RAO GANTI** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **GANTI RAVI KUMAR KANTHA RAO** S/o **KANTHA RAO GANTI,** R/o. H.No. 5-10-135, Kishanpura, Hanamkonda, Hanumakonda-506001., Telangana, India have changed my name to **RAVI KUMAR GANTI** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★ I **Potireddy Ravinder** (old Name), H.No. 8-2-70/43A. Writer Basthi, Gollagudem, kothagudem Bhadradri kothagudem-507101, Telangana, India,have changed my name **Potireddy Ravinder Reddy** to **Pothireddy Ravindar Reddy** (New name), S/o **Potireddy Papi Reddy.**
NTW-000

CHANGE OF NAME
★I **Potireddy ShriLata W/o Pothireddy Ravindar Reddy** (old Name) H.No. 8-2-70/43A. Writer Basthi Gollagudem, kothagudem, Bhadradri kothagudem-507101, Telangana, India, have changed my name **Potireddy ShriLata** to **Pothireddy Sri Latha** W/o **Pothireddy Ravindar Reddy** (New Name).
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హనుమకొండ చౌరస్తా: కేడీసీలో బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఐనవోలు: మండల కేంద్రంలోని పాఠశాలలో ఎంఈవో ఆనందం, విద్యార్థులు, ఉపాధ్యాయులు

ధర్మసాగర్: మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

భీమదేవరపల్లి: ఎస్ఆర్‌కే పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులతో కలిసి ముందస్తు బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

విద్యాసంస్థల్లో ఆడిపాడిన విద్యార్థినులు, టీచర్లు

జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీలోని మహిళా కేంద్రం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పెరటి మల్లారెడ్డి ప్రారంభించారు. కాలేజీ ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ పుల్ల రమేశ్, మహిళా కేంద్రం సంచాలకులు శ్రీలత, సహాయక రిజిస్ట్రార్ అశోక్‌బాబు పాల్గొన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఆట-పాటలతో హోరెత్తించారు. ప్రిన్సిపాల్ జి.రాజారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ రజనీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఎస్ఆర్‌కే ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయినులు బతుకమ్మను పేర్చి విద్యార్థులతో కలిసి ఆడారు. ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, టీచర్లు కవిత, ఉమామహేశ్వరీ, శృతి, అశ్విని, భీమేశ్వరి, అస్మా, అభిలాష్, రామకృష్ణ, శోభ పాల్గొన్నారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి విద్యార్థినులు, అధ్యాపకులతో కలిసి ఆడారు. విభాగాధిపతులు ఇ.సుదర్శన్, కే మహేందర్, ఎస్ వాణీశ్రీ, ఏవో వేణుగోపాలస్వామి, కో ఆర్డినేటర్లు ఝాన్సీ పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాయంపేట మండలంలోని నవోదయ, పెద్దకోడెపాకలోని శ్రీవేద, ప్రగతిసింగారంలోని సన్‌రైజ్, ప్రభుత్వ పాఠశాల్లో చిన్నారులు, టీచర్లు బతుకమ్మలు పేర్చి ఆట ఆడారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్, హౌసుబుజుర్గు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులు, టీచర్లు ముందుస్తు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. హెచ్ఎంలు కందకట్ల ప్రభాకర్, రవికుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలు పేర్చి సంబురాలు జరుపుకున్నారు. ఎంఈవో ఆనందం, హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, విద్యా వారధి జిల్లా అధ్యక్షుడు బీమళ్ల సారయ్య, ఉపాధ్యాయులు అనిత, మహేందర్‌రెడ్డి, లక్ష్మీ, విజయ, రేవతి, భావన్‌కుమార్ పాల్గొన్నారు. హనుమకొండ భవానీనగర్‌లోని సన్‌షైన్ ప్లేస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు బతుకమ్మలను పేర్చి ఆనందంగా ఆడారు. కార్యక్రమంలో టీచర్లు శ్రీలేఖ, సునీత, శిల్ప, కుసుమ, రమ్య, నవ్య తదితరులు పాల్గొన్నారు. – నమస్తే, నెట్‌వర్క్

హనుమకొండ చౌరస్తా: ఆర్ట్స్ కాలేజీ బతుకమ్మ సంబురాల్లో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి

బట్టుపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హనుమకొండ: బతుకమ్మలతో చిన్నారులు

హసన్‌పర్తి: బతుకమ్మలతో వస్తున్న ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు

ఆత్మకూరు : విద్యార్థినులతో బతుకమ్మ ఆడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందకట్ల ప్రభాకర్

శాయంపేట: బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు, ఉపాధ్యాయులు

నలుగురు ఎస్సైల బదిలీ

సుబేదారి, అక్టోబర్ 1: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నలుగురు ఎస్సైలు బదిలీ అయ్యారు. సీపీ అంబర్ కిషోర్‌ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్‌కే హమీద్ బచ్చన్నపేటకు, ఇక్కడ పనిచేస్తున్న కే సతీశ్ కమిషనరేట్ ఐటీ కోర్‌కు, ఎస్‌బీలో పనిచేస్తున్న బీ చందర్ వర్ధన్నపేటకు, ఇక్కడ పనిచేసిన ప్రవీణ్‌కుమార్ కేయూసీకి బదిలీ అయ్యారు.

డీజేల వినియోగంపై నిషేధం

సుబేదారి, అక్టోబర్ 1: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో డీజేల వినియోగంపై నిషేధం విధిస్తూ సీపీ అంబర్ కిషోర్‌ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీజేలతో వచ్చే అధిక శబ్దంతో వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపులో డీజే సౌండ్స్, బాణసంచా ఉపయోగించొద్దని, అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

హెచ్ఎం వేధింపులపై విచారణ

కమలాపూర్, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం మీస రాజమల్లయ్య వేధింపులపై ఎంఈఓ రాంకిషన్‌రాజు మంగళవారం విచారణ జరిపారు. రాజమల్లయ్య కొంతకాలంగా మానసిక వేధింపులకు గురిచేస్తున్నట్లు జూనియర్ అసిస్టెంట్ శారద కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో డీఈవో ఆదేశాలు జారీచేశారు. భూపాలపల్లి, కమలాపూర్ మండలాల్లో ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేసిన రాజమల్లయ్య తీరుపై ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆధారాలతో మీడియాకు అందజేశారు. దీంతో ఆయనపై పాఠశాల స్టాఫ్ సమక్షంలో ఎంఈవో విచారణ చేశారు.


విచారణ చేస్తున్న ఎంఈవో రాంకిషన్‌రాజు

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు యాత్ర బ్రోచర్ ఆవిష్కరణ

కాజీపేట, అక్టోబర్ 1: దక్షిణ భారత దేశంలో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు యాత్రపై కాజీపేట రైల్వేస్టేషన్‌లోని వీఐపీ లాంజ్‌లో మంగళవారం బ్రోచర్‌ను ఆవిష్కరించి, ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఆర్‌సీటీసీ టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్ సెంగర్ మాట్లాడుతూ పర్యాటకులను చారిత్రాక ప్రదేశాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శింపజేయడమే ఐఆర్‌సీటీసీ లక్ష్యమన్నారు. ఈ రైలు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి నవంబర్ 6న బయల్దేరుతుందని, ఎనిమిది రాత్రులు, తొమ్మిది రోజులతో 14వ తేదీన తిరిగి సికింద్రాబాద్‌కు చేరుకుంటుందని వివరించారు. దివ్య దక్షిణ్ యాత్ర అండ్ జ్యోతిర్లింగ, భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలుయాత్ర పర్యాటకులను అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచీ, తంజాపూర్‌లను సందర్శింపజేయనున్నట్లు తెలిపారు. ఈ రైలు కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూర్, రేణిగుట రైల్వేస్టేషన్లలో ఆగుతుందని వివరించారు. 14 బోగీలు ఉంటాయని, టికెట్‌ను మూడు విభాగాలు స్లీపర్‌లో ఒక్కొక్కరికి రూ.14,250, థర్డ్ ఏసీ రూ.21,900, సెకండ్ ఏసీ రూ.28,850, 5 నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు కూడా టికెట్ తీసుకోవాలని చెప్పారు. సమాచారం కోసం ప్రశాంత్ 9281030749, శ్రీకాంత్ 9281030750 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు. తెలంగాణ టూరిజం అధికారి కుసుమ సూర్యకిరణ్, టూరిజం మానిటర్లు ప్రశాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఆర్‌సీటీసీ అధికారులు

రేపటి నుంచి దేవీశరన్నవరాత్రోత్సవాలు

వేయిస్తంభాల ఆలయంలో కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గంగు ఉపేంద్రశర్మ

హనుమకొండ/ హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. నవరాత్రి ఉత్సవ ప్రచార కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు మాడిశెట్టి రాజ్‌కుమార్, గండ్రాతి రాజు, ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటయ్య, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, సందీప్‌శర్మ, ప్రణవ్ ఆవిష్కరించారు. ఉపేంద్రశర్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమ దంపతుల సౌజన్యంతో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. 2న ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ, జానపద, సాహిత్యపరమైన పాటలు పాడిన మహిళలకు రాధేశ్యాం సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అనంతుల కేదారి అండ్ సన్స్ వారు, కన్సోలేషన్ బహుమతులు పీఎన్ మూర్తి క్లాత్ మార్చంట్ వారు అందిస్తారని పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, నాయిని నీలిమ పాల్గొని ప్రదానం చేస్తారని తెలిపారు. హనుమకొండ పద్మాక్షికాలనీలోని శ్రీహనుమద్గిరి పద్మాక్షి ఆలయంలోనూ ఈ నెల 3వ తేదీ నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు నాగిళ్ల శంకరశర్మ, వేద పండితుడు బ్రహ్మశ్రీ నాగిళ్ల షణ్ముక పద్మనాభ అవధాని తెలిపారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కాజీపేట, అక్టోబర్ 1: దర్గా కాజీపేట ప్రాంతంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకుడు ఓరుగంటి సాంబయ్య అన్నారు. స్థానిక కనకదుర్గ కమ్యూనిటీ హాల్‌లో సీపీఎం నాయకుడు పోతరబోయిన సర్వయ్య అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులు సరిగా చేపట్టకపోవడంతో మురుగునీరు నిలిచి దోమలు పెరిగి స్థానికులు విషజ్వరాలు బారిన పడుతున్నారని తెలిపారు. బంధంచెరువు ప్రాంతంలోని శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించి, నీటి, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. దర్గా-బట్టుపల్లి మధ్య రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సీపీఎం దర్గా శాఖ కమిటీని ఎన్నుకున్నారు. తొట్టె మల్లేశం, భద్రయ్య, బాబు, వెంకటేశ్, కుమారస్వామి, శ్రీను, విజయ్, బాలరాజు, వేణు, లక్ష్మయ్య, వీరస్వామి, మొగిలి పాల్గొన్నారు.

కనకదుర్గ గుడి దారికి స్థలం ఖరారు

శాయంపేట, అక్టోబర్ 1: గుడికి దారి సమస్యపై లోకాయుక్తలో ఫిర్యాదు చేయగా పరిష్కారం లభించిందని తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి సాంబయ్య మంగళవారం తెలిపారు. శాయంపేటలోని కనకదుర్గ గుడికి దారి లేకపోవడంపై లోకాయుక్తలో కేసు వేయగా పరకాల ఆర్డీవో పరిశీలించి స్థలాన్ని అప్పగించారని పేర్కొన్నారు. మండల కేంద్రం నుంచి మైలారం వెళ్లే దారిలో పురాతన కనకదుర్గమ్మ ఆలయం ఉందని, కొన్నేళ్లుగా గుడికి దారి లేకుండా చేశారని వంగర సాంబయ్య లోకాయుక్తలో ఫిర్యాదు చేశాడు. దీంతో పరకాల ఆర్డీఓ నారాయణ పరిశీలించి దారి కోసం మూడు గుంటల స్థలాన్ని ఖరారు చేసి, నక్ష పంచుల పంచనామాతో లోకాయుక్తకు సమర్పించారు. ఈమేరకు రెవెన్యూ అధికారులు అధికారికంగా అందజేసినట్లు చెప్పారు.

లోకాయుక్తతో గుడి స్థలం పత్రాన్ని చూపుతున్న సాంబయ్య

'స్టెప్' ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

శాయంపేట, అక్టోబర్ 1: స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 4, 5, 6 తేదీల్లో టీచర్లు, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ శిక్షణా తరగతులు నిర్వహించనున్న ట్లు వరంగల్ విభాగం సమన్వయకర్త కందగట్ల గోపాల్ తెలిపారు. శాయంపేటలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కళ్లులోని ధ్యాన మందిరంలో ఉంటాయని, పాల్గొనే వారికి ఉచిత వసతి, భోజనం, మెటీరియల్, సర్టిఫికెట్ ఇస్తారన్నారు. 9392213311 సెల్ నంబర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

వయోవృద్ధులకు డే కేర్ సెంటర్ ప్రారంభం

హనుమకొండ, అక్టోబర్ 1: వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పరిషత్ ఆవరణలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అందులోని ఫిజియోథెరపీ యూనిట్‌తోపాటు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధులకు 20రోజుల్లో డే కేర్ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఇందులో ఫిజియోథెరపీ సేవలు, లైబ్రరీ, ఆట వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సెంటర్‌ను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి రాజమణి మాట్లాడుతూ హనుమకొండ, పరకాల డివిజన్ల పరిధిలో నిరాదరణకు గురైన వృద్ధుల ఫిర్యాదుల పరిష్కారం కోసం రెండు ట్రిబ్యునళ్లు పనిచేస్తున్నాయని తెలిపారు. వయోవృద్ధులకు గుర్తింపు కార్డులను అందజేసినట్లు చెప్పారు. వయోవృద్ధుల అవసరాల కోసం చేయూత అంబులెన్స్‌ను అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు దామెర నర్సయ్య, సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, తేరాల యుగేందర్, విజయలక్ష్మి, చంద్రమౌళి మాట్లాడారు. వయోవృద్ధులను కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాజేందర్, వాసుదేవాచారి, చంద్రమౌళి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్‌చార్జి అధికారి ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, సీడీపీఓ విశ్వజ పాల్గొన్నారు. కాగా, హనుమకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో అహ్మదీయ, నేతాజీ యువ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు. రక్తదానం చేసిన యువతకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ విజయేందర్ రెడ్డి, అహ్మదీయ యూత్ అసోసియేషన్ నాయకులు ఆసిఫ్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. కాగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, డబుల్ బెడ్‌రూం గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ నుంచి కలెక్టర్ ప్రావీణ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్, నారాయణ పాల్గొన్నారు.

వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

'అండర్-19'లో కరీంనగర్, నిజామాబాద్ జట్ల శుభారంభం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ కేంద్రంగా కొనసాగుతున్న అండర్-19 అంతర్ జిల్లా పోటీల్లో పూల్-బీ విభాగంలో క్రికెట్ పోటీల్లో కరీంనగర్, నిజామాబాద్ జట్లు ప్రత్యర్థి జట్లని ఓడించి శుభారంభం చేశాయి. కోమటిపల్లి క్రీడా మైదానంలో ఆదిలాబాద్-నిజామాబాద్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చివరిబంతి వరకు పోరాడగా అదృష్టం నిజామాబాద్ జట్టు పక్షాన ఉండటంతో ఒక్క వికెట్ తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆదిలాబాద్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 28.3 ఓవర్లు ఎదుర్కొని 93 పరుగులకు ఆలౌటైంది. నిజామాబాద్ బౌలర్లు కుద్దుస్ 4 వికెట్లు తీయగా, నవీన్ 3 వికెట్లు తీసి నిజామాబాద్ గెలుపునకు బాటలు వేశారు. 94 లక్ష్యఛేదనలో నిజామాబాద్ 27.5 ఓవర్లు ఆడి 9 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసి విజయం అందుకున్నట్లు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. కాగా, మొగిలిచర్ల క్రీడా మైదానంలో ఖమ్మం-కరీంనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఖమ్మం జట్టు నిర్ణీత 50 ఓవర్లకు కేవలం 25.4 ఓవర్లు ఎదుర్కొని 99 పరుగులకు ఆలౌట్ కాగా, ఖమ్మం బ్యాట్స్‌మెన్ నేహిత్ 34 పరుగులు చేయగా, కరీంనగర్ బౌలర్ అర్షాద్, 4 వికెట్లు, విఘ్నేష్ 4 వికెట్లతో రాణించారు. 100 పరుగుల లక్ష్ఛేదనలో బరిలోకి దిగిన కరీంనగర్ జట్టు కేవలం 17.1 ఓవర్లు ఎదుర్కొని 4 వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తక్షిల్ 50 పరుగులు చేయగా, రుత్విక్ 32 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకభూమిక పోషించారు.

కరీంనగర్ జట్టుతో నిర్వాహకులు

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

కమలాపూర్, అక్టోబర్ 1: మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఆర్ఐలు మంగళవారం సైకిళ్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఎర్రబెల్లి లక్ష్మి, లింగారావు దంపతుల ఇద్దరు కుమారులు విఠల్‌రావు, విజయ్‌మోహన్‌రావు అమెరికాలో నివసిస్తున్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలకు ఉప్పలపల్లి నుంచి రావాలంటే విద్యార్థులు ఇబ్బంది పడుతుండటంతో రూ.51వేల విలువైన సైకిళ్లను కొనుగోలు చేశారు. ఎంఈఓ రాంకిషన్‌రాజు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. పాఠశాల చైర్మన్ బండారి రాధ, మాజీ ఎంపీటీసీ సంపత్‌రావు, శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు ఉమాదేవి, సంపత్‌కుమార్, శ్రీధరాచారి, నయీంపాషా, రామకృష్ణయ్య, కొంరయ్య, ఇందిరారాణి, కిరణ్, పాపయ్య, కోమల, శ్రీనివాస్ పాల్గొన్నారు.


విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎన్ఆర్ఐలు

రోడ్డు మరమ్మతు చేసుకున్న ఆటోడ్రైవర్లు

ఐనవోలు, అక్టోబర్ 1: ఆటో కార్మికులు, గ్రామస్తులు ఏకమై సమస్యను పరిష్కరించుకున్నారు. మండలంలోని కొండపర్తిలో గత ప్రభుత్వ హయాంలో ఐనవోలు నుంచి కొండపర్తికి, భట్టుపల్లి నుంచి కొండపర్తికి, వరంగల్ నుంచి కొండపర్తి, వనమాలకనపర్తి నుంచి కొండపర్తికి రోడ్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభమయ్యాక ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. ఆయా రోడ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో సోమవారం ఆటో యూనియన్ అధ్యక్షుడు సాంబరాజు, మిగతా ఆటోడ్రైవర్లు, గ్రామస్తులు కలిసి క్వారీకి వెళ్లి మట్టి కావాలని కోరగా కొండపర్తి -వరంగల్‌కు వెళ్లే రోడ్డుకు సుమారుగా కిలోమీటర్ వరకు మట్టిపోయించి తాత్కాలికంగా మరమ్మతు చేసుకున్నారు.


కొండపర్తి-వరంగల్ రోడ్డుపై మట్టి పోయిస్తున్న సాంబరాజు

రేషన్ బియ్యం కొంటే కేసు పెట్టిస్తాం

శాయంపేట, అక్టోబర్ 1: రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తే కేసు పెట్టిస్తానని తహసీల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. మండలంలోని రేషన్ డీలర్లతో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు షాప్ ఉదయం, సాయంత్రం తెరిచి బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ నెలలో బతుకమ్మ, దసరా పండుగలు ఉన్నందున డీలర్లు ఎక్కడికి వెళ్లినా పర్మిషన్ తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేస్తే కేసు పెట్టిస్తామని హెచ్చరించారు. డీటీ పద్మావతి, ఆర్ఐ శరత్, రమేశ్, డీలర్లు మల్లయ్య, బాపురావు, ప్రకాశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ